క్లుప్తంగా

సుదర్శన యజ్ఞం



మహబూబాబాద్ రూరల్ : శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం శ్రీ సుదర్శన యజ్ఞం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ముడుంబై లక్ష్మీ నారాయణాచార్యులు ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికిపైగా భక్తుల గోత్రనామాలపై అర్చన చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు.

4న సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవాలు



తొర్రూరు రూరల్ : ఈనెల 4న మండలంలోని వల్మిడి గ్రామంలో పున:ప్రతిష్ఠించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తామని సర్పంచ్‌లు శీలం లింగన్నగౌడ్, హపావత్ సురేష్, విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని వెంకటాపురం, అమర్‌సింగ్ తండా, దుబ్బతండాలకు గురువారం చేరుకున్న ప్రచార రథానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు లింగన్న, సురేష్, విజయ్‌కుమార్ మాట్లాడారు. ఆలయాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉత్సవాల్లో పాల్గొంటారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, సీసీ రేణుక, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి యువకుడి మృతి

కేసముద్రం : గుర్తు తెలియని రైలు నుంచి పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజు కథనం ప్రకారం.. సికింద్రాబాద్ నుంచి డౌన్‌లైన్‌లో కేసముద్రం మీదుగా వెళ్తున్న రైలులో ప్రయాణిస్తున్న సుమారు 20–25 ఏళ్ల వయస్కుడైన యువకుడు తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రమాదవశాత్తు జారి ప్లాట్‌ఫాంపై పడిపోయాడు. కాళ్లకు, చేతులకు, తలకు తీవ్ర గాయాలు కావడంతో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. బూడిద రంగు జీన్స్ ప్యాంట్, నలుపు రంగు ఫుల్‌షర్ట్, బ్లూకలర్ షార్ట్ ధరించాడని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. మృతుడి వద్ద ఆధారాలు, గుర్తింపు పత్రాలు లేవన్నారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించినట్టు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

లారీ ఢీకొని దంపతులకు గాయాలు

మహబూబాబాద్ రూరల్ : వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన జిల్లా కేంద్ర శివారులోని బాలాజీ కోల్డు స్టోరేజీ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కురవి మండలం బంగారుగూడెం జీపీ పరిధిలోని చౌళ్లతండాకు చెందిన బానోత్ ప్రశాంత్–శిరీష దంపతులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి వైద్యపరీక్షల కోసం వచ్చి తిరిగి వెళ్తుండగా వెనుక నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఇద్దరు రోడ్డు పక్కనున్న ముళ్లపొదల్లో పడిపోయారు. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు తాట్యతండా సర్పంచ్ భూక్య రమేష్‌కు సమాచారం అందించగా ఆయన అక్కడకు చేరుకుని వారిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

వృద్ధుడికి..

దోర్నకల్ : ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వృద్ధుడు అదుపు తప్పి కింద పడి గాయాలపాలయ్యాడు. వివరాలిలా.. బయ్యారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గుగులోత్ భీమ్లా తన మనుమడు శేఖర్‌తో కలిసి మిరప నారు కోసం ద్విచక్ర వాహనంపై గొల్లచర్ల సమీపంలోని నర్సరీకి గురువారం బయల్దేరగా గొల్లచర్ల క్రాస్ రోడ్డు వద్ద భీమ్లా కాలు ద్విచక్ర వాహనం చక్రంలో పడగా వాహనం అదుపు తప్పి పడిపోయింది. గాయాలు కావడంతో 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గిరిజన సంప్రదాయాలను పరిరక్షించాలి

దేవరుప్పుల: గిరిజన సంప్రదాయాలను పరిరక్షించాలని టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నల్లకుంటతండా, లకావత్‌తండా(ఎం)లో తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనుల పండుగల్లో మానవజీవన విధానం ముడిపడి ఉంటుందన్నారు. ఇలాంటి ఉత్సవాలు భావితరాలకు అందేలా యువత పాటు పడాలని పునరుద్ఘాటించారు. యాకు, భాగ్య, చంద్రు. హచ్చు, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ఏఐటీయూసీ నాయకులకు రాఖీ కడుతున్న సెకండ్ ఏఎన్ఎంలు



మహబూబాబాద్ అర్బన్ : విద్యార్థులకు రాఖీ కడుతున్న అధ్యాపకురాలు



దోర్నకల్ : కౌన్సిలర్ మోనికా యశోధర్ జైన్‌కు రాఖీ కడుతున్న సోదరి



కురవి : చిట్టి తమ్ముడికి రాఖీ కడుతున్న అక్కయ్యలు



నెల్లికుదురు : మునిగలవీడులో చెట్లకు రాఖీ కడుతున్న సర్పంచ్, గ్రామస్తులు



ఊరూరా ఘనంగా రాఖీ

జిల్లావ్యాప్తంగా ఊరూరా రాఖీ పండుగను గురువారం వేడుకగా జరుపుకున్నారు. మహిళలు సోదరులకు రాఖీ కట్టి మిఠాయిలు పంచగా వారికి సోదరులు చీరలు, ఇతర కానుకలు అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో ముస్లిము సోదరులకు హిందూ మహిళలు రాఖీ కట్టారు. కళాశాలల్లో, పాఠశాలల్లోనూ రాఖీ పండుగ నిర్వహించారు.

–సాక్షి నెట్‌వర్క్



నర్సింహులపేట : పొలం వద్ద..



మరిపెడ రూరల్ : వీరారంలో..



మహబూబాబాద్ రూరల్: సబ్ జైలు వద్ద పోలీసు అధికారులు, సిబ్బందికి రాఖీ కడుతున్న సఖీ కేంద్ర సభ్యులు



దంతాలపల్లి : రాఖీ కడుతున్న భూక్య సంగీత



గార్ల : సోదరుడికి రాఖీ కడుతున్న మహిళ



పెద్దవంగరలో..



కేసముద్రం : ఉప్పరపల్లిలో..



గంగారంలో..

బీజేపీకి గుణపాఠం తప్పదు

బయ్యారం : ఇకనైనా వెంటనే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించకుంటే బీజేపీకి గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న కోండ్ర ఎల్లయ్య తెలిపారు. మండలంలోని గంధంపల్లి గ్రామంలో మాతంగి ఉపేందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. 100 రోజుల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదిస్తామని బీజేపీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిందని విమర్శించారు. వర్గీకరణ కోసం పోరాటం తప్పదన్నారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు గోపీ, కొమ్ము వీరభద్రం, నాగేష్, అయిలయ్య, వీరన్న, పుల్లూరి వేణు, సుమంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సేవలతోనే ఆర్టీసీ ఉద్యోగులకు గుర్తింపు

నెహ్రూసెంటర్ : విధి నిర్వహణలో అందించిన సేవలతోనే ఆర్టీసీ ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ పట్టాభి లక్ష్మయ్య స్పష్టం చేశారు. నేడు ఉద్యోగ విరమణ చేసిన సమ్మయ్య–సుభద్ర, టి.వెంకటేశ్వర్లు–సత్యవతి దంపతులను ఉద్యోగులు డిపో ఆవరణలో శాలువాలు కప్పి గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టాభి లక్ష్మయ్య మాట్లాడారు. ఉద్యోగులకు విరమణ సహజమన్నారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వహించిన ఉద్యోగ విరమణ పొందిన క్రమంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రశాంతమైన జీవనం సాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు అజీముద్దీన్, డిపో ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పట్టాభి లక్ష్మయ్య, ఉద్యోగులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేస్తున్న భక్తులు

గార్ల : తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని సీతంపేటలోని రామాలయంలో వేదపండితుడు యాదగిరిస్వామి ఆధ్వర్యంలో గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. గండు శ్రీనివాస్–మంజుల, మురళి–మమత, ఉపేందర్–హేమలత దంపతులు వ్రతాలు నిర్వహించగా కార్యక్రమంలో సర్పంచ్ బి.లావణ్య శ్రీనివాస్, టీటీడీ ధర్మ ప్రచార మండలి సభ్యుడు మాలోత్ రాములు, జిల్లా ప్రోగ్రాం అధికారి కృష్ణమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ బుడిగ వెంకటేశ్వర్లు, నాయకులు గోదాల వెంకట్‌రెడ్డి, పరుచూరి సాయి బాబా, మాలోత్ శివ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలపై నిర్లక్ష్యం దారుణం

మహబూబాబాద్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెకండ్ ఏఎన్ఎంలు 16 రోజులుగా సమ్మె చేస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, ఉపాధ్యక్షుడు నల్లా శ్రావణ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెలో ఏఐటీయూసీ నేతలు నవీన్, శ్రావణ్ కూర్చుని మద్దతు తెలిపి మాట్లాడారు. సెకండ్ ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలను ఇకనైనా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు జ్యోతి, సరిత, అశ్విని, ముంతాజ్, విజయ, భద్రమ్మ, సుశీల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

‘పెద్దాపురం’ మృతి తీరనిలోటు

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ పులిగిళ్ల పెద్దాపురం మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న అన్నారు. మండల కేంద్రంలోని కొత్తవాడలో గురువారం నిర్వహించిన సంతాప సభ పెద్దాపురం చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల తాజా, మాజీ అధ్యక్షుడు తీగల దయాకర్, బస్వ మల్లేషం, ప్రధాన కార్యదర్శి చింత రవి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, పొట్టిగుట్ట తండా సర్పంచ్ మూఢ శంకర్ నాయక్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శీల తిరుమలేష్, లొడంగి వెంకటేశ్వర్లు, జంగు రాజు, కొమురయ్య, నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

మండలంలోని కడవెండికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు యాదగిరిరావు మృతి చెందగా ఎలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్‌రెడ్డి, తాటిపల్లి మహేష్, మాజీ సర్పంచ్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన ‘డబుల్’ నిర్మాణం

గార్ల : రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయిన దుస్థితి నెలకొంది. మండలంలో తొలి విడతలో భాగంగా ముల్కనూరు, మర్రిగూడెం, పుల్లూరు, సేరిపురం, బుద్దారం గ్రామ పంచాయతీలకు 20 చొప్పున మొత్తం 100 డబుల్ బెడ్రూం ఇళ్లను ఏడేళ్ల క్రితం ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో పుల్లూరు, మర్రిగూడెం గ్రామ పంచాయతీల్లో చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాన్ని గతేడాది పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించారు. మిగతా ముల్కనూరు, బుద్దారం గ్రామ పంచాయతీల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. సేరిపురం పంచాయతీలో ఇళ్ల నిర్మాణానికి ఇప్పటివరకు ప్రభుత్వ స్థలం కేటాయించని దయనీయ స్థితి చోటు చేసుకుంది. మండలంలో కేవలం పుల్లూరు, మర్రిగూడెం పంచాయతీల్లో మాత్రమే 40 ఇళ్లు పేదలకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగతా ముల్కనూరు, బుద్దారం గ్రామ పంచాయతీల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఇళ్ల నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రెండు గ్రామ పంచాయతీల్లో నత్తనడకన సాగుతున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చొరవ తీసుకుని అర్హులందరికీ త్వరగా అందజేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మండలంలోని గుంపెళ్లగూడెంలో నిలిచిపోయిన డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

ముల్కనూరు, బుద్దారం పంచాయతీల్లో నిలి చిన ఇళ్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిర్మాణాలు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటా.

–సాలార్, ఏఈ, ఐటీడీఏ

మాజీ సర్పంచ్ శంకర్‌పై కోతుల దాడి



గార్ల : స్థానిక మాజీ సర్పంచ్ అజ్మీర శంకర్‌పై గురువారం కోతులు మూకుమ్మడిగా దాడి చేశాయి. ఆయన తలకు, చేతిపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయన్ను ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. వివరాలిలా.. మండలంలోని పూసలతండ గ్రామం నుంచి పొలానికి వెళ్తున్న శంకర్‌పై 30 కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. తీవ్ర గాయాలపాల్జేశాయి. ఆయన్ను స్థానికులు హుటాహుటిన స్థానిక సీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఏరియా ఆస్పత్రికి పంపించారు. మండలంలో ఈ ఘటన కలకలం రేపింది.

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ దుష్ప్రచారం

కురవి : డోర్నకల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలౌతుందనే భయంతోనే ఆ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కందికొండకు చెందిన సీపీఎం కార్యకర్తలు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చేసిన ప్రకటనలో వాస్తవం లేదని పేర్కొన్నారు. చౌకబారు ఎత్తుగడలను మానుకోవాలని హితవు పలికారు.

కళాకారులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

చిన్నగూడూరు : కళాకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్ తెలిపారు. మండలంలోని దాశరథి కోలాట బృందానికి గురువారం ఆయన గజ్జెలు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర కీలకంగా నిలిచిందని చెప్పారు. అందుకే ప్రభుత్వం కళాకారులకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కళాకారులకు చేయూత అందించేలా సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. అనంతరం కోలాట బృందం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, బీఆర్ఎస్ నాయకులు ధారాసింగ్, గండి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు గజ్జెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వృద్ధుడికి పోగొట్టుకున్న నగదు అందజేత

గార్ల : కిరాణం దుకాణం సమీపంలో పోగొట్టుకున్న రూ.9 వేల నగదును బాధితుడికి ఎస్సై బానోత్ వెంకన్న గురువారం అందజేశారు. వివరాలిలా.. మండలంలోని కొత్తపోచారం గ్రామానికి చెందిన పసుపులేటి భిక్షమయ్య ఈనెల 17న గ్రామంలోని కిరాణం దుకాణం వద్ద నిత్యావసర వస్తువులు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్తున్న సమయంలో జేబులో నుంచి రూ.9 వేల నగదు జారిపోయింది. ఇంటి నుంచి కిరాణ దుకాణ దారిలో వెతికినా దొరకలేదు. దీంతో భిక్షమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టడంతో నగదు తమకు దొరికిందంటూ కొందరు యువకులు అప్పగించారు. దీంతో భిక్షమయ్యకు ఆయన పోగొట్టుకున్న నగదును ఎస్సై వెంకన్న చేతుల మీదుగా అందజేశారు.



భిక్షమయ్యకు నగదు అందజేస్తున్న ఎస్సై వెంకన్న

బాధిత కుటుంబానికి చేయూత

ములుగు రూరల్: గోవిందరావుపట మండలం దుంపెల్లిగూడెంకు చెందిన మల్లారెడ్డి, మల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ పరామర్శించి 50 కేజీల చొప్పున బియ్యం అదజేశారు. కార్యక్రమంలో నాయకులు సోమయ్య, నాగేందర్ రావు, జనార్ధన్‌రెడ్డి, కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపుపై హర్షం

ములుగు రూరల్ : ప్రధాని మోదీ తీసుకున్న గ్యాస్ సిలిండర్‌పై ధర తగ్గించడపై హర్షం వ్యక్తం చేశారు. గోవిందరావుపేట మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం తేజరాజు మాట్లాడారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.200లు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లకు రూ.400 రాయితీ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, సాంబశివ రెడ్డి, సత్యనారాయణ, అంతిరెడ్డి, చంద జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై వీఓఏలు..

కొడకండ్ల/దేవరుప్పుల: ప్రభుత్వం మహిళా సంఘ సహాయకుల వేతనాల పెంపు, జీఓ జారీ చేయడంపై వీఓఏలు హర్షం వెలిబుచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.